"మంచిది. మరి మల్లెపుడు గలుత్తరు" అని అడిగిండు యింటియన్నమనిషి.

"మీకు అప్పుడెప్పుడైన పనైతె జెయ్యనివ్రి. ఇంతట్లనే మల్లగుత్తం లేపోతె ఎవలనన్న జోలిచ్చి పిలిపిచ్చుకుంటం లేయి." అన్నడు లింగిమనిషి.

"మరి యిగపోతం" అని యిద్దరు లేసిన్రు.

"మంచిది" సాగనంపినట్టు అన్నడు లింగిమనిషి.

"లాల్‌సలాం" పిడికిలెత్తి వీడ్కోలుసెప్పిన్రిల్లు.

"లాల్‌సలాం" అన్నడు లింగిమనిషి.

యిప్పసెట్టుపక్కనుంచి ఈమల్లకెల్లి అటువడి యెల్లిపోయిన్రిల్లు.

"అల్సమైపాయె. మనకోసం ఎదిరిసూత్తన్నడుగావచ్చు యిగపోదామా" అన్నడు అచివరదాక ఏమ్మాట్లాడని మనిషి "అక్కడ ఎంతపరేషానైతడో. మన కేమన్న అయిందేమోనని గిట్ల! జెల్దిపోదాంపా" అన్నడు మల్ల.

"గన్ని పరేషానేంగారనుకో. అరిసెంగిట్లయితే గీడిదాకఅచ్చి సూసిపోని యాడదేకపోతే జరుగకాడంటె ఆరిగిండనుకొమ్మని సెప్పిన. ఇంక ఇటంకల ఎవలు రాకట్టున్నడుగద. మందందరు జమైనోరేదో చేపోతే పోలీసులపిలిచ్చి మనో ల్లను ఏమన్నజేసిరో" అనుకుంట నిలవడి గద్దెక్కి పిల్లకొవ్వెంట ఎవలన్న వత్తున్నరో అని నిక్కినిక్కిసూసిండు.

ఎవలో సైకిల్లనుగావి యిటేఅత్తున్నరు

"అదేంది మొగిలి మనకోసమే వత్తున్నట్టున్నడు" అన్నడు యిటుతిరిగి

పిండి ఎండేసుకున్న బట్టలు మడతపెట్టి సంచిల ఓ పక్కకు పెట్టుకున్నరు. పోవుటానికి తయారైన్రు. కూసున్నకాడ ఆనవాలులేకుంట సూసుకున్నడు.

"నమస్తె అన్నా!" అన్నడు మొగిలి అన్నదగ్గరికచ్చి. ఒరెర్రి అవుతలికేయి లొంతల సైకిల్లు అడ్డంపండవెట్టిన్రు.

"నమస్తె" అన్నడు అన్న నల్లటిముఖంమీద నవ్వుమెరుస్తుంది,

మొగిలెంటవచ్చిన శంకర్ని సూసుకుంట "ఏం శంకర్ బాగున్నావా?" అని మందలిచ్చిండు అన్న

ఆవాటుగ్గ నవ్వుగనవ్విండు శంకర్.

